ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
13-09-2024
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 13 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి




## గాంధీని అరెస్ట్ చేసిన పోలీసులు

తెలంగాణలో పొలిటికల్ హీట్ నెలకొంది. బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.


## దాడి చేసిన వారిని శిక్షించాలి

» మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



✍ జయభేరి, హైదరాబాద్:

అరెకపూడి గాంధీ పై దాడికి నిరసనగా సీపీ ని కలుద్దాం అంటే ఆయన్ లేడని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కౌశిక్ రెడ్డి మీద దాడి చేసిన వారి మీద హత్య ప్రయత్నం కేసు నమోదు చేయాలి. వెంటనే వారిని అరెస్ట్ చేయాలి. దాడి వెనకాల అనుకూలంగా వ్యవరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. గేటెడ్ కమ్యూనిటీ దగ్గర వెయిటింగ్ చేయకుండా డైరెక్ట్ గా దాడి కు దిగారు. పోలీసులు దాడికి సహకరించారు. వెంటనే వారిని సస్పెండ్ చేయాలి. దాడి చేసిన వారిమీద కఠిన చర్యలు తీసుకోవాలి. రెండు ప్రధాన డిమాండ్ లు నెరవేవేరే వరకు సీపీ ఆఫీస్ లోనే బైఠాయిస్తామని అన్నారు.



## అగ్రి గోల్డ్ కేసులో రాజీవ్ కు షాక్

✍ జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 12:

అగ్రిగోల్డ్ భూముల కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. జోగి రాజీవ్, మండల సర్వేయర్‌కు పర్సనల్ నోటీసులు ఇవ్వాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. రాజీవ్, రమేష్‌లను

...మిగతాది 2 లో





## ఫ్రస్టేషన్ లో ట్రంప్.. స్మైల్ తో కమలా...

✍ జయభేరి, న్యూయార్క్, సెప్టెంబర్ 12:

తో ఊగిపోతే.. భారతీయ మూలాలున్న వైస్ ప్రెసిడెంట్ కమలాహారిస్ మాత్రం చిరునవ్వుతోనే డిబెట్ తో పాటు అమెరికన్ల హృదయాలనూ గెలుచుకున్నారు. ఈ డిబేట్ పై ఇండిపెండెంట్ సంస్థ SSRS ద్వారా పోల్ నిర్వహించిన CNN.. అత్యధిక అమెరికన్లకు డిబెట్ లో హారిస్ సమయ స్ఫూర్తి, ఆమె విధానాలు ఆకట్టుకున్నట్లు తేలింది. దాదాపు 63 శాతం మంది డిబేట్ వ్యూవర్స్ కమలకు జై కొడితే కేవలం 37 శాతం మంది మాత్రమే ట్రంప్‌నకు మద్దతు తెలిపారు. న్యూయార్క్ టైమ్స్ , సీనా కాలేజ్ సంయుక్తంగా నిర్వ హించిన సర్వేలో ఇద్దరికీ నెక్ టూ నెక్ ఫైట్ జరిగినట్లు వీవర్స్ అభిప్రాయపడినట్లు తేలింది.ప్రెసిడెన్షియల్ డిబేట్ లో రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్ క్యాండిడేట్ అయిన డొనాల్డ్ ట్రంప్ అంతగా పరఫార్మ్ చేయలేదని ఆయన మద్దతుదారులే పేర్కొన్నారు. ఆయన మద్దతుదారుల్లో దాదాపు 69 శాతం మంది మాత్రమే ట్రంప్ డిబేట్ పట్ల సంతృప్తి వ్యక్తం చేయగా.. హారిస్ మద్దతుదారుల్లో మాత్రం 96 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. జూన్‌లో డెమోక్రాట్లకు నాటి ప్రెసిడెన్షియల్ క్యాండిడేట్‌గా ఉన్న ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌ని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవుట్ ఫెర్మామ్ చేయగా.. ఈ డిబేట్‌లో వైస్ ప్రెసిడెంట్ కమలాహారిస్ సరిగ్గా బదులిచ్చారంటూ

...మిగతాది 2 లో

## 17న ప్రజా పాలన దినోత్సవం

- పబ్లిక్ గార్డెన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించానున్న సిఎం రేవంత్ రెడ్డి
- ఏర్పాట్లపై అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉన్నత స్థాయి సమావేశం

✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 12:

ఈనెల 17వ తేదీన నిర్వహించే ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గారు ఉదయం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ప్రజా పాలన దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి







## కేసీఆర్ సైలెంట్ వెనుక.. రీజనేంటీ..?

ప్రజా క్షేత్రంలో ఓడిపోయినా..
న్యాయస్థానంలో గెలిచామని గులాబీ నేతలు డబ్బా కొట్టుకుంటున్నా రా?
ఈ విషయంలో కేసీఆర్ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు?
ఎమ్మెల్యేలపై వేటు కష్టమనే విషయం ఆయనకు ముందే తెలుసా?
అందుకోసమే న్యాయస్థానం తీర్పు ఇచ్చినా సైలెంట్ ఉన్నారా?
పార్టీ నుంచి వెళ్లబోయే ఎమ్మెల్యేలను ఆపేందుకు ఈ ఎత్తుగడ వేశారా?
ఇలా రకరకాల ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి.

## కౌశిక్ ను చంపే కుట్ర జరుగుతోంది




✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 12:

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నేతలు దాడి చేయటాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పట్టపగలే ఒక ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి హత్యాయత్నానికి ప్రయత్నిస్తున్నారంటే రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచి పోలీసుల సాయంతో అరికెపూడి గాంధీ అనుచరులు రెచ్చిపోయి దాడులకు పాల్పడటమేమిటని అన్నారు. రాష్ట్రాన్ని ఫ్యాక్షనిజం, రౌడీయిజానికి అడ్డాగా మార్చేస్తుండటం చూస్తుంటే బాధేస్తుందని అన్నారు. ఇది కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించిన దాడేనని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం




## సీపీఎం నేత సీతారాం ఏచూరి కన్నుమూత

✍ జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నూమూశారు. శ్వాసకోశ సంబంధిత, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆగస్ట్ 19 నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్సం పొందుతున్నారు. వెంటిలేటర్‌పై ఆయనకు వైద్యులు చికిత్స అందించారు. చివరికి ఆయన పరిస్థితి విషమించడంతో సెప్టెంబర్ 12 గురువారం తుది శ్వాస విడిచారు.తీవ్ర జ్వరంతో బాధపడుతున్న సీతారాం ఏచూరి ఆగస్టు 19న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. ఆయన 25 రోజులుగా చికిత్స పొందుతున్నారు. 72 ఏళ్ల ఏచూరి సీపీఎం నేతకు ఇటీవల




## ఏపి ముఖ్యమంత్రితో మంత్రి ఉత్తమ్ భేటి

✍ జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 12:

ఏ.పి ముఖ్యమంత్రి చంద్రబాబు తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగానే కలిసారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట చంద్రబాబును కలిసిన కోదాడశాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ ఉన్నారు.నాలుగోసారీ ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడిని అభినందించిన మంత్రిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం మధ్యాహ్నం భేటి అయ్యారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆయన సతీమణి కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ చంద్రబాబు నాయుడుని కలిశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి లో జరిగిన ఈ భేటి కేవలం మర్యాద పూర్వకంగానే కలిసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.తాజాగా జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించి నాల్గో సారీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉత్తమ్ దంపతులు అభినందించారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## రీజనేంటీ..?

తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై బీఆర్ఎస్ నేతలు వేసిన అనర్హత పిటిషన్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ అంశాన్ని కేవలం నాలుగు వారాల్లో తేల్చాలని స్పీకర్ కార్యాలయం కార్యదర్శిని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పుపై గులాబీ పార్టీ నేతలు ఎంజాయ్ చేశారు.. చేస్తున్నారు. కేసు గురించి ఏం జరుగుతుందో కూడా బీఆర్ఎస్ నేతలకు అంతా తెలుసు. న్యాయస్థానం తీర్పు రాగానే అదిగో ఉప ఎన్నికలు వస్తున్నాయంటూ హడావుడి తప్పితే.. ఏమీ ఉండదని వాళ్లకూ తెలుసు. ఇక్కడ చాలా అంశాలను ప్రస్తావిస్తున్నారు కాంగ్రెస్ వాదులు. ఎమ్మెల్యేల అనర్హత గురించి నిర్ణయం తీసుకునే అధికారం న్యాయస్థానాలకు లేదని చెబుతున్నారు. ఏది జరిగినా స్పీకర్ నిర్ణయం మేరకు మాత్రమే ఉంటుంది. ఆయన నిర్ణయంపై న్యాయస్థానం రాజ్యాంగ సమీక్ష చేసే అధికారం కలిగి ఉంటాయని కొన్ని కేసుల సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయం తెల్సిందే. న్యాయస్థానం గడువు ఇచ్చిన నాలుగువారాలు అంటే ఒక నెల. నాలుగు వారాల తర్వాత న్యాయస్థానం ఇచ్చే తీర్పును డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయవచ్చు. ఇక్కడ కుదరదంటే సుప్రీంకోర్టుకు వెళ్లవచ్చు. ఈ తతంగమంతా అయ్యేసరికి మూడు లేదా నాలుగేళ్లు పడే ఛాన్స్ వుందని అంటున్నారు. అందుకే ఈ విషయంలో మాజీ సీఎం కేసీఆర్ సైలెంట్‌గా వున్నారని, అంత హ్యాపీగా లేరని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ తరహా పనులే చేసిందని గుర్తు చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. బీఆర్ఎస్ నుంచి వెళ్లిన, త్వరలో వెళ్లబోతున్న ఎమ్మెల్యేలను కాస్త భయపెట్టడం తప్పితే మరొకటి లేదన్నది ఆ పార్టీ నేతలే స్వయంగా చెబుతున్నారు. ఎమ్మెల్యేల అనర్హత గురించి మాట్లాడే నైతిక హక్కు కారు పార్టీకి లేదంటున్నారు. గడిచిన పదేళ్లు కేసీఆర్ వివిధ పార్టీలను బీఆర్ఎస్‌లో కలిపేశారని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ విధంగా చేయలేదని అంటున్నారు. ఆ పార్టీలో లైఫ్ ఉందని భావించిన నేతలు వస్తున్నారని అంటోంది. ఎమ్మెల్యే అనర్హతపై బీజేపీ నేతలు నోరు ఎత్తే ఛాన్స్ లేదని అంటున్నారు కాంగ్రెస్ నేతలు. గడిచిన పదేళ్లు కేంద్రంలోని మోదీ సర్కార్ ఆ తరహా ఎత్తుగడలు ఎన్నో చేసిందని అంటున్నారు. పెద్దల సభలో మెజార్టీ లేకుండా ప్రత్యర్థి పార్టీ నేతల చేత రాజీనామా చేయించి బలాన్ని పెంచుకుందని అంటున్నారు. ఇప్పుడూ అదే చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రీసెంట్‌గా టీఎంసీ రాజ్యసభ సభ్యుడు రాజీనామా వెనుక ఇదే జరిగిందని గుర్తు చేస్తున్నారు. గతంలో టీడీపీ ఎంపీలను ఆ పార్టీకి రాజీనామా చేయించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు

## కౌశిక్ ను చంపే కుట్ర జరుగుతోంది

చేశారు. గత కొన్ని రోజులుగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డిని ఈ ప్రభుత్వం టార్గెట్ చేసిందని అన్నారు. కావాలనే తనపై అక్రమ కేసులు, హత్యాయత్నాలకు పాల్పడి బెదిరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఉడుత ఊపులకు బీఆర్ఎస్ బెదరదని కేటీఆర్ స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డిని చంపే కుట్ర చేస్తున్నారని ఆయనకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్తానన్న కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచిన పోలీసులు.. అరికెపూడి గాంధీని మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చేందుకు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. వందల మంది రౌడీలు కోడిగుడ్లు, రాళ్లతో దాడులు చేశారంటే పక్కా ముందస్తుగా ప్లాన్ చేసే ఈ దాడి చేశారని కేటీఆర్ అన్నారు. పూర్తిగా ప్రభుత్వం, పోలీసుల సహకారంతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఇలాంటి చిల్లర చేష్టలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చూస్తుంటే జాలేస్తోందని అన్నారు.

**కౌశిక్ రెడ్డికి భద్రత ఇవ్వాలి - హరీశ్ రావు**

''ఇదేం ప్రజాస్వామ్యం, ఇదేం ప్రజాపాలన, ఇదేం ఇందిరమ్మ రాజ్యం.. మా పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి చేర్చుకోవడంతో పాటు, వారినే ఉసిగొల్పి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య. కాంగ్రెస్ పార్టీ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో జరిగిన దాడి ఇది. రేవంత్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. రాళ్లు, గుడ్లు, టమాటాలతో మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మంది మార్బలంతో వెళ్లి దాడి చేయడం హేయమైన చర్య. పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందన్నది సుస్పష్టం. ఇంటి మీదకు వస్తామని ప్రెస్ మీట్ లో ప్రకటించి, అనుచరులతో దాడి చేసినప్పటికీ నిలువరించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తీవ్రంగా విఫలమైంది. పట్టపగలు ప్రజాప్రతినిధి మీద జరిగిన ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. దాడి చేసిన గాంధీని, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలి. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం'' అని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## సీతారాం ఏచూరి కన్నుమూత

క్యాటరాక్ట్ ఆపరేషన్ కూడా జరిగింది. డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ గౌరి నేతృత్వంలో వైద్య బృందం ఆయనకు చికిత్స అందించింది. అయితే ఇన్‌ఫెక్షన్ తొలగించేందుకు ఉపయోగించిన మందులు పనిచేయకపోవడంతో జపాన్ నుంచి ప్రత్యేక మందులు కూడా తెప్పించారు. ఢిల్లీలోని ఎయిమ్స్ చికిత్స పొందుతున్న ఆయన ఇవాళ తుది శ్వాస విడిచారు. దీంతో కమ్యూనిస్ట్ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. సీతారాం ఏచూరి 1952 ఆగస్టు 12న చెన్నైలో సర్వేశ్వర సోమయాజులు ఏచూరి - కల్పకం ఏచూరి దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసం అంతా హైదరాబాద్ లోనే జరిగింది. హైదరాబాద్ లో 10వ తరగతి వరకూ చదువుకున్న సీతారాం.. ఆ తర్వాత ఢిల్లీ సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో బీఏ (ఆనర్స్) చదివారు. జేఎన్ యూలో ఎంఏ (ఎకనామిక్స్) చేశారు. 1974లో సీతారాం ఏచూరి ఎస్ఎఫ్ఐ సభ్యుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. జేఎన్ యూ విద్యార్థి నాయకుడిగా మూడుసార్లు ఎన్నికైన ఆయన.. 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారు. 3 సార్లు జేఎన్ యూ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. 1999లో పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్నారు. జేఎన్ యూ ను వామపక్షాల కంచుకోటగా మార్చడంలో కీలక పాత్ర పోషించారు .2005లో సీతారాం ఏచూరి తొలిసారి బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. రాజ్యసభ సభ్యునిగా సుదీర్ఘకాలం బాధ్యతలు నిర్వర్తించారు. 2015, 2018, 2022 సంవత్సరాల్లో వరుసగా సీపీఎం జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.

**సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి**

ప్రముఖ రాజకీయవేత్త, వామపక్ష యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పై మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. సీతారాం ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో అడుగుపెట్టిన ఏచూరి దాదాపు నాలుగు దశాబ్ధాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి అన్నారు. రాజ్య సభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఆయన దేశంలో అందరికీ సుపరిచితుడయ్యారని.. ఆయన లేని లోటు పూడ్చలేనిదని అన్నారు.

## అగ్రి గోల్డ్ కేసులో రాజీవ్ కు షాక్

కస్టడీకి ఇవ్వాలని దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును వచ్చే వారానికి వాయిదా వేసింది. రాజీవ్, రమేష్‌బెయిల్ రద్దు చేయాలని ACB దాఖలు చేసిన పిటిషన్లు వేరే బెంచ్‌కు బదిలీ చేయాలని హైకోర్టు ఆదేశిచింది. దీంతో అగ్రి గోల్డ్ భూముల కేసులో రాజీవ్ కు షాక్ తగిలినట్లైంది. జోగి రాజీవ్ కు పర్సనల్ నోటీసులు అందించిన తర్వాత.. అతడిని కస్టడీకి అనుమతించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాయంత్రం డీజీపీ ఆదేశాలు అందిన తర్వాత.. రేపు జోగి రమేష్ కు, సర్వేయర్ కు ఏసీబీ నోటీసులు అందించనుంది. సోమవారం సాయంత్రం 5 గంటల్లోగా విచారణకు రావాలని ఆ నోటీసుల్లో ఏసీబీ పేర్కొననుంది. విచారణకు హాజరు కాని నేపథ్యంలో.. కోర్టు నుంచి విచారణకు సహకరించాలని ఆదేశాలు జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. విచారణకు హాజరు కాని నేపథ్యంలో.. కోర్టు ధిక్కరణ కింద బెయిల్ పిటిషన్ ను రద్దు చేయాలని ఏసీబీ అధికారులు హైకోర్టును కోరే ఛాన్స్ ఉంది. మరి రాజీవ్, మండల సర్వేయర్ విచారణకు సహకరిస్తారో లేదో నన్నది చూడాలి. ఏపీ మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్ ను అగ్రి గోల్డ్ భూముల వ్యవహారంలో ఏసీబీ అధికారులు గతనెల 13న అరెస్ట్ చేశారు. ఒకే భూమిని విరివిగా పలువురికి అమ్మారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఏ2గా జోగి వెంకటేశ్వరరావు, ఏ3గా సర్వేయర్ రమేష్, ఏ4గా సర్వేయర్ దేదీప్య, ఏ6గా మండల సర్వేయర్ రమేష్, ఏ7గా డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్ ఉన్నారు.

# సవాళ్లు, ప్రతి సవాళ్లు ఉద్రిక్త పరిస్థితులు

# గాంధీని అరెస్ట్ చేసిన పోలీసులు

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 12:**

తెలంగాణలో పొలిటికల్ హీట్ నెలకొంది. బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్తానని సవాల్ చేసిన అరికెపూడి గాంధీ తన అనుచరులతో కలిసి కొండాపూర్‌లోని ఆయన నివాసానికి గురువారం ఉదయం వెళ్లారు. గాంధీ ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పుతానని ఇటీవల కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించగా.. దీనిపై గాంధీ సైతం అదే స్థాయిలో మండిపడ్డారు. ఈ క్రమంలో కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు భారీగా మోహరించగా.. గాంధీ అనుచరులు కౌశిక్ రెడ్డి ఇంటిపై రాళ్లు, గుడ్లు, టమోటాలతో దాడి చేశారు. ఇంట్లో పూలకుండీలతో అద్దాలను ధ్వంసం చేశారు. ఇరువర్గాలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఒక్కసారిగా లోపలికి దూసుకురావడంతో పోలీసులు సైతం వారిని అదుపు చేయలేకపోయారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్దే అరికెపూడి గాంధీ తన అనుచరులతో బైఠాయించారు. పోలీసులు ఆయన్ను అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేయగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డిని బయటకు పిలవాలని.. లేకుంటే తననే లోపలికి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే పోలీసులు, గాంధీ అనుచరుల మధ్య తోపులాట జరిగింది. కొందరు అనుచరులు గేటు తోసుకుంటూ లోపలికి వెళ్లారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతున్న క్రమంలో పోలీసులు గాంధీని అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. బీఆర్ఎస్‌లోకి వచ్చినప్పటి నుంచి కౌశిక్ రెడ్డి తీరు సరిగ్గా లేదని అరికెపూడి గాంధీ మండిపడ్డారు. ఆయన తీరు వల్లే ఆ పార్టీ ఓటమి పాలైందని.. ఆయన కోవర్టుగా వ్యవహరించారని విమర్శించారు. కౌశిక్ రెడ్డి వ్యక్తిత్వం తెలుసుకోకుండా బీఆర్ఎస్‌లో స్థానం కల్పించారని.. ఆయన ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

కాగా, అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే తెలంగాణ భవన్‌కు రావాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. 'అరికెపూడి తనతో పంచాయతీ అని పదే పదే చెబుతున్నారు. బీఆర్ఎస్ బీ ఫాంపై గెలిచి కాంగ్రెస్‌లో ఎలా చేరుతారు.?. భూ పంచాయతీలో సెటిల్‌మెంట్ల కోసమే కాంగ్రెస్ గూటికి వెళ్లారు. ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలి. అరికెపూడి బీఆర్ఎస్‌లో ఉంటూ తెలంగాణ భవన్‌కు రావాలి. అక్కడి నుంచి ఇద్దరం కేసీఆర్ వద్దకు వెళ్దాం. ఒకవేళ కాంగ్రెస్‌లో చేరితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలి. శుక్రవారం ఉదయం పార్టీ కార్యకర్తలతో కలిసి గాంధీ ఇంటికి వెళ్తాం. ఆయన్ను సాదరంగా తోడ్కొని కేసీఆర్ వద్దకు వెళ్తాం. కాంగ్రెస్‌లో చేరలేదని అరికెపూడి అన్నారు. మా పార్టీ ఎమ్మెల్యే కాబట్టే ఆయన ఇంటికి వెళ్తామంటున్నాం.' అని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. అటు, తన ఇంటి వద్ద అరికెపూడి ఆందోళన చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. సామాన్య ప్రజలకు ప్రభుత్వం ఎలా రక్షణ ఇస్తుందని ప్రశ్నించారు. 'హత్య చేయడానికే నా ఇంటి వద్దకు వచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు బీఆర్ఎస్ పార్టీ తడాఖా చూపిస్తాం. గురువారం అరికెపూడి గాంధీ చేసిన చర్యకు శుక్రవారం ప్రతిచర్య ఉంటుంది. నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డను. దాడి విషయాన్ని సీపీ దృష్టికి తీసుకెళ్దామని ఫోన్ చేస్తే ఎత్తలేదు. శుక్రవారం ఉదయం అరికెపూడి ఇంటికెళ్లి గులాబీ కండువా కప్పుతాం.' అని పునరుద్ఘాటించారు.

**సుమోటోగా తీసుకున్న మహిళా కమిషన్**

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో రాజకీయాలు మరోసారి కాకమీద ఉన్నాయి. దీనిపై ప్రెస్‌మీట్ పెట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్‌పైన, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై తీవ్ర విమర్శలు చేశారు. సిగ్గు ఉంటే పార్టీ మారిన స్పీకర్ నిర్ణయానికి ముందే రాజీనామా చేయాలని అన్నారు. లేకుంటే వారందరికీ చీర గాజులు పంపిస్తానంటూ అన్నారు. వాటిని వేసుకొని తిరగాలని సూచించారు. ఎప్పుడూ కేసీఆర్ వ్యక్తిగతగా ఏ ఎమ్మెల్యేలకు కండువాలు కప్పలేదని అలా నిరూపిస్తే రాజీనామా చేస్తానని అన్నారు. మరోవైపు అరికెపూడి గాంధీపై కూడా కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే తెలంగాణ భవన్‌కు రావాలని సవాల్ చేశారు. లేకుంటే తానే గాంధీ ఇంటికి వెళ్లి గులాబీ జెండా ఆయన ఇంటిపై ఎగరేసి వస్తానని అన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెడతానంటూ సవాల్ చేశారు. కౌశిక్ రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఆయన్ని ఏ క్షణంలోనైనా అరెస్టు చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఆయన ఇంటి చుట్టూ పోలీసులు మోహరించారు. ఆతన ఇంటి నుంచి వెళ్లి గాంధీ ఇంటి వద్ద హడావిడి చేస్తే సమస్యలు ఎదురవుతాయని భావించిన పోలీసులు ఆయన్ని బయటకు రాకుండా కట్టడి చేస్తున్నారు. ముందు జాగ్రత్తగా అరెస్టు చేసే వేరే ప్రాంతానికి తరలించే అవకాశం కూడా ఉందని చెబుతున్నారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై అరికెపూడి గాంధీ ఆగ్రహం వ్యక్తం చేసారు. 11 గంటలకు తన ఇంటికి కౌశిక్ రెడ్డి రాకపోతే 12 గంటలకు తానే స్వయంగా కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్తానంటూ సవాల్ చేశారు గాంధీ. కేసీఆర్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని తనకు ఎప్పుడూ గౌరవం ఉంటుందని అన్నారు. కానీ కౌశిక్ రెడ్డి లాంటి బ్రోకర్లతోనే అసలు సమస్య వస్తోందని మండిపడ్డారు. దీంతో అరికెపూడి ఇంటి వద్ద కూడా భారీగా పోలీసులు మోహరించారు. ఆయన్ని కూడా హౌస్ అరెస్టు చేశారు. మరోవైపు కౌశిక్ రెడ్డి కామెంట్స్‌పై కాంగ్రెస్ మహిళా నేతలు ఫైర్ అయ్యారు. ఆయన చేసిన చీరా గాజుల విమర్శలపై కూడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసలు బీఆర్ఎస్ పుట్టుకే ఫిరాయింపులతో మొదలైందని అన్నారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి చేసిన కామెంట్స్‌ను మహిళా కమిషన్ సుమోటోగా తీసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఇలాంటి మాటలు పదే పదే మాట్లాడితే మాత్రం కౌశిక్ రెడ్డికి కచ్చితంగా చెప్పుతో బుద్ధి చెబుతామన్నారు. ఆయన మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని అన్నారు. పదేళ్లు పార్టీ ఫిరాయింపులను కేసీఆర్ ప్రోత్సహించారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. వీటిని ప్రోత్సహించిన కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు ఏం పంపాలని ప్రశ్నించారు.



### రాళ్లతో దాడి... ఉద్రిక్తం

ఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీకౌశిక్‌రెడ్డి సవాల్‌ప్రతి సవాల్ మధ్య వాతావరణం వేడెక్కింది. కౌశిక్‌రెడ్డి విసిరిన ఛాలెంజ్‌ను స్వీకరించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ రంగంలోకి దిగేశారు. తన ఇంటి నుంచి నేరుగా కొండాపూర్‌లోని కౌశిక్ నివాసానికి చేరుకున్నారు. ఈ క్రమంలో గాంధీ అనుచరులు కౌశిక్‌రెడ్డి ఇంట్లోకి చొరబడే ప్రయత్నం చేశారు. గేటు ఎక్కి లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే ఇంటిపై గాంధీ మద్దతుదారులు రాళ్లు, చెప్పులు టమాటాలు విసిరారు. దీంతో కౌశిక్ ఇంటి వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పరిస్థితి గమనించిన పోలీసులు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇటు గాంధీ మద్దతుదారులు.. అటు కౌశిక్ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కార్యకర్తలను నిలువరించే ప్రయత్నం చేశారు. అయినా సరే గాంధీ మద్దతుదారులు వెనక్కి తగ్గలేదు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.. నీ ఇంటి కొచ్చా.. దమ్ముంటే బయటకి రా అంటూ డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి కోవర్టు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవర్టుల మూలంగా పార్టీ నాశనం అయ్యిందని దుయ్యబట్టారు. తమపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రాంతీయ విభేధాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారని విరుచుకుపడ్డారుమహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతావా అంటూ మండిపడ్డారు గాంధీ. కరీంనగర్ నుంచి నీవు బతకడానికి రాలేదా అంటూ ప్రశ్నించారాయన. క్రిమినల్ అని తెలిసి గవర్నర్ దూరంగా పెట్టింది వాస్తవం కాదా? అంటూ విమర్శించారు గాంధీ. మరోవైపు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అదేస్థాయిలో రెచ్చిపోయారు. తెలంగాణ పవరేంటో రేపు చూపిస్తానన్నారు. ఈ క్రమంలో నాన్ లోకల్ అంశాన్ని తెరపైకి తెచ్చారు. చివరకు పరిస్థితి గమనించిన పోలీసులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని అదుపులోకి తీసుకుని మరో ప్రాంతానికి తరలించారు.

## ప్రజా పాలన దినోత్సవం

అధికారుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేడు నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవమైన 17వ తేదీన ఉదయం ముఖ్యమంత్రి అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పబ్లిక్ గార్డెన్ లో పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి గారి ప్రసంగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను సి.ఎస్. ఆదేశించారు. సభా స్థలంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆహ్వానితుల వాహనాలకు సరైన పార్కింగ్ సదుపాయం, శానిటేషన్, పీఏ సిస్టం, భద్రతా తదితర ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. 17న గణేష్ నిమజ్జనం ఉన్నందున ఈ సమావేశానికి హాజరయ్యే వారికి ట్రాఫిక్ నియంత్రణ, తగు మార్గాలను ముందస్తుగా తెలియచేయాలని నగర పోలీసు అధికారులకు సూచించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలు, పర్యాటక భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, ఫైర్ సర్వీసులు డీజీ నాగి రెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, జీహెచ్ ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ హనుమంత రావు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రస్టేషన్ లో ట్రంప్.. స్మైల్ తో కమలా

ఆమె సపోర్టర్స్ చెబుతున్నారు. ట్రంప్ మాత్రం డిబెట్ ముగిసిన తర్వాత ఇదో అద్భుతమైన డిబేట్‌గా పేర్కొంటూ ప్రకటన చేశారు. ఈ పోల్స్ మాత్రం డిబేట్‌పై వీవర్స్ అభిప్రాయాలను మాత్రమే తెలియ చేయనుండగా.. అవి ఓట్లుగా మారాల్సి ఉంది. ఈ డిబేట్ చూసిన పాప్ స్టార్ టేలర్ స్విఫ్ట్ .. హారిస్‌కు తన మద్దతు తెలిపారు. ఈ డిబేట్‌లో ఎవరు గెలిచారన్న దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ట్రంప్ వీక్‌నెస్‌ను పట్టుకొని హారిస్ విజయవంతంగా తన వ్యూహాన్ని అమలు చేశారు తప్ప తన పాలసీలు ఏంటన్నది పూర్తిగా వివరించలేక పోయారని కొందరు అనలిస్టులు అభిప్రాయపడ్డారు. ట్రంప్ తన సమయాన్ని ఎక్కువగా ఇమ్మిగ్రెంట్స్ సహా నేషనల్ అబార్షన్ పాలసీ మాత్రమే కేంద్రీకరించడం కూడా హారిస్‌కు కలిసి వచ్చిన అంశంగా పేర్కొన్నారు. జో బైడెన్ విఫలమైన టారిఫ్ ఇష్యూలోకి హారిస్‌ను లాగిన ట్రంప్.. దానిని సమర్థంగా కొనసాగించి ఉంటే డిబేట్ మరోలా ఉండేదని అనలిస్టులు అంటున్నారు. ఇలా ట్రంప్ చేసిన స్వయంకృతాపరాధాలు హారిస్‌కు వరంగా మారాయని తాను సులువుగా డిబేట్ చేసేందుకు అవకాశం ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. ఈ డిబేట్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన వారు తమ అభిప్రాయాలను తెలిపారు. అందులో 44 శాతం మంది తమ సమస్యల పట్ల హారిస్‌కు అవగాహన ఉందని తెలపగా.. 40 శాతం మంది ట్రంప్ తమ సమస్యలు తీర్చగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇమ్మిగ్రెంట్స్ అంశంలో కమాండ్ ఇన్ ఛీఫ్ మాదిరిగా ట్రంప్ ముందుండి సమస్యను పరిష్కరించగలరని అమెరికన్లు 23 అడ్వాంటేజ్ పాయింట్లు ఇవ్వగా.. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడంలో కమలా ముందుంటారంటూ ఆమెకు ఈ విషయంలో 9 అడ్వాంటేజ్ పాయింట్లు ఇచ్చారు. వీరి ఇరువురి మధ్య మరో డిబేట్ అక్టోబర్‌లో ఉంటుందని కొందరు పేర్కొంటుండగా మంగళవారం జరిగినదే మొదటిది చివరిది అయ్యే అవకాశం ఉందని పొలిటికల్ అనలిస్టులు అంచనా వేస్తున్నారు. ట్రంప్‌పై హారిస్ ఇలానే తన ఆధిపత్యాన్ని ఓట్లుగా మలుచుకోగలిగితే అమెరికా తొలి మహిళా అధ్యక్షురాలుగా మన భారత మూలాలున్న ఆమె బాధ్యతలు చేపట్టడం అంత కష్టమేమీ కాదని పొలిటికల్ అనలిస్టులు అంచనా వేస్తున్నారు.



## FTCCI ఉచిత హోమియో క్యాంపు

- రోగాల కోసం ప్రతి ఔషధం పద్ధతి ఉత్తమమైనది
- తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్తులో వైద్య రంగంలో AI సవాలుగా మారనుంది: ప్రశాంతి IAS, ఆయుష్ డైరెక్టర్

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 12:**

నగరం డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా & వైరల్ జ్వరాలతో అల్లాడుతున్న నేపథ్యంలో ఉచిత హోమియో శిబిరాన్ని నిర్వహించారు. రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టిసిసిఐ ప్రాంగణంలో గురువారం సాయంత్రం ఎఫ్‌టిసిసిఐ దీనిని నిర్వహించింది. అల్లోపతి, ఆయుష్‌లోని అగ్ర నిపుణులు నివారణ, చికిత్స, పోస్ట్ ఫీవర్ కేర్ మొదలైన వాటి గురించి ప్రసంగించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ వైద్య కళాశాల నిపుణులచే ఉచిత హోమియోపతి కన్సల్టేషన్ & మెడిసిన్ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఎఫ్‌టిసిసిఐ ప్రెసిడెంట్ సురేష్ సింఘాల్ మాట్లాడుతూ.. పౌరులు స్వల్పకాలికంగా, దీర్ఘకాలికంగా ఇబ్బందులు పడకుండా చూడడమే ఈ సమావేశం ఉద్దేశమని అన్నారు. జ్వరాలపై అవగాహన కల్పించేందుకు. దాని నివారణ, చికిత్స. మనమందరం ఒక బృందంగా పని చేస్తాము, సాధ్యమైన చోటల్లా సహకరిస్తాము. ఆరోగ్యవంతమైన పౌరులు సంతోషకరమైన తెలంగాణ లక్ష్యాన్ని సాధించండి అన్నారు. ప్రశాంతి IAS, డైరెక్టర్, ఆయుష్ విభాగం, ఇది ఆవశ్యకమని అన్నారు. ప్రభుత్వం ఈ పని చేసి ఉండాల్సింది. ప్రజలు కష్టాలను ఎదుర్కొంటున్నారు. FTCCI వారి కృషికి ఆమె ప్రశంసించారు. నేను ఔషధం యొక్క ప్రతి రూపాన్ని ఉత్తమంగా తీసుకోవడానికి ప్రోత్సహించేదానిని, అన్ని రకాల వైద్య పద్ధతుల కోసం మనం ఎందుకు తలుపులు తెరవకూడదు అని అడిగింది. సంప్రదాయ వైద్య విధానంలో శిక్షణ తప్పనిసరిగా ఉండాలి. వైద్య నిపుణులందరికీ ఈ మందులన్నీ తెలియాలి అన్నారు. ఫ్లూ వ్యాక్సిన్‌లు పనిచేస్తాయా లేదా అనేది చర్చనీయాంశమని ఆమె అన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో AI సవాలుగా మారుతుందని ప్రశాంతి అన్నారు. హెల్త్‌కేర్ కమిటీ కన్వీనర్ శేఖర్ అగర్వాల్ ప్రసంగించారు.

# హైకోర్టులో లభించని ఊరట




- పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం
- మున్సిపల్ వాళ్ళు చర్యలు తీసుకుంటామని ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వనప్పుడు స్టే అడగడం అర్థ రహితం అని ధర్మాసనం ప్రకటన
- త్వరగా నిర్ణయం ప్రకటించాలని సంబంధిత అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ

**జయభేరి, వరంగల్ :**

కాకతీయ యూనివర్సిటీ సర్వే నెంబర్ 229 లో భూకబ్జా దారులు 235 సర్వే నెంబర్ గా మార్చు కొని గత కొన్నేళ్లుగా ఇండ్లు కట్టుకొని నివాసం వుంటున్న నేపథ్యంలో యూనివర్సిటీ అధ్యాపక సంఘం అకుట్, విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి, కేయూ అధికారులకు, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగా ఇటీవల విజిలెన్స్ అధికారులు ల్యాండ్ మరియు రెవెన్యూ అధికారులతో సర్వే చేయించగా కేయూ భూములు భూకబ్జా జరిగిందని దీనిలో కేయూ ఏ.అర్ అశోక్ బాబు నివాసముంటు న్న ఇల్లుతో సహా మరి కొందరు కూడా ఉన్నారని విచారణ అధికారులు తెల్చడంతో 9 మంది హైకో ర్టును ఆశ్రయించారు. ఈరోజు హైకోర్టులో వాదనలు విన్న ధర్మాసనం స్టే ఇవ్వడానికి నిరాకరించింది. వివ రాల్లోకి వెళితే, సెక్షన్ 254 కింద డిప్యూటీ కమీషనర్, కాజీపేట సర్కిల్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వారు మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ వారు సెప్టెంబర్ 2 న కేయూ పరిదిలో వున్న భూముల ఆక్ర మణకు సంబంధించి బీసీ కాలనీ గుండ్ల సింగారం కుమారపల్లి లో వుంటున్న కొందరికి నోటీసులు జారీ చేశారు. వీరిలో 9 మంది హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టులో ఈరోజు వీరి అభ్యర్థనపై వారి న్యాయ వాది చిక్కుడు ప్రభాకర్ వాదనలను వినిపించారు. వరంగల్ మున్సిపల్ వారు ఇచ్చిన నోటీసులకు ఇదే నెల 5 న ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఇచ్చిన సమాధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, సమా ధానాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఎటువంటి చర్యలు మున్సిపల్ వారు చేపట్టుకూడదని ఉత్తర్వులు వెలువరించాలని కోరారు.

వాదనలు విన్న ధర్మాసనం రాత్రి ఉత్తర్వులను విడుదల చేసింది. తేదీ 26.03.2022 న వరంగల్ మున్సిపల్, కాజీపేట సర్కిల్ మున్సిపల్ కార్యాల యం నుండి ఆరోపణలు ఎదుర్కొంటున్న పెండ్లి అశోక్ బాబు ఇంటితో సహా 13 మందికి నోటీసులు జారీ చేయగా తేదీ 30.03.2022 న ఆ నోటీసులకు సమాధానం సమర్పించారని, ఆ తర్వాత మున్సిపల్ అధికారులు ఆ సమాధానానికి ఎటువంటి చర్యలు చేపట్టకుండా మళ్ళీ తేదీ 2.09.2024 నాడు మళ్ళీ నోటీసులు జారీ చేశారని, రెండవ సారి నోటీసులు అందుకున్న భూ ఆక్రమణ ఆరోపణలు ఎదుర్కొంటు న్న వారు మళ్ళీ తేదీ 5.09.2024 న రెండవ సారి కూడా వాటికి సమాధానం ఇస్తూ అన్ని డాక్యుమెంట్ లు సమర్పించారని ఆ తర్వాత విజిలెన్స్ అధికారు లు, రెవిన్యూ మరియు ల్యాండ్ సర్వే వాళ్ళతో తేదీ 9.9.2024 మరియు 10.9.2024 రోజుల్లో సర్వే చేయించి ఆక్రమణకు గురయిన భాగాన్ని కూల్చి వేసేందుకు మార్కింగ్ చేశారని ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. అయితే మున్సిపల్ అధికారులు తదుపరి చర్యలు తీసుకునేముందు భూ ఆక్రమణ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఇచ్చిన డాక్యుమెంట్ లను క్షు ణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులు చట్టానికి అనుగుణంగా ఉత్తర్వులను వెంటనే జారీచేయాలని హైకోర్టు అభిప్రాయ పడింది.

**ఇక మున్సిపల్ అధికారుల చర్యలే మిగిలి ఉన్నాయి....**

ల్యాండ్ సర్వే అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి చేసిన సర్వే రిపోర్టును వెంటనే బయట పెట్టాల ని రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు కూడా మున్సిపల్ అధికారులకు ఆదేశించిన దరిమిలా వెంటనే మున్సిపల్ అధికారులు ఆక్రమణ కు గురయిన ఇండ్లను కూల్చివేసి కాకతీయ యూని వర్సిటీకి అప్పగించాలని విద్యార్థి ఉద్యోగ సంఘాల నుండి డిమాండ్ వెలువడుతుంది. కోర్టు ఉత్తర్వుల ప్రకారం సంబంధిత అధికారులు రంగంలోకి దిగి చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా గత కొన్నేళ్లు గా ఏ ఆర్ అశోక్ బాబు ఆక్రమణ భూమిని అనుభవిం చినందుకు గాను వెంటనే సస్పెండ్ చేసి ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తుంది.




## రాష్ట్ర స్థాయి కోకో పోటీలకు ఎంపికైన తుంకుంట పాఠశాల విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన పాఠశాల అధ్యాపక బృందం, గ్రామస్తులు

**జయభేరి, సెప్టెంబర్ 12:**

తెలంగాణ కోకో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 34 వ రాష్ట్రస్థాయి కోకో పోటీలకు మేడ్చల్ జిల్లా తుంకుంటలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 13 నుండి మల్లాపూర్ మౌలాలి లోని హౌసింగ్ బోర్డ్ కాలనీ గ్రౌండ్ మైదానంలో ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి . కాగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టుకు గాను బాలుర విభాగంలో జి. సాయి, ఉదయ్ కిరణ్, అనిల్ , హేమంతరావు, ఎంపిక కాగా బాలికల విభాగంలో అలేఖ్య, మౌనిక ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కోకో పోటీలకు ఎంపిక అయిన వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత కుమారి మరియు ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు జై హింద్ , కోకో క్లబ్ సభ్యులు అభినందించారు . రాష్ట్ర స్థాయిలో కూడ క్రీడాకారులు మెరుగైన ప్రదర్శన కనబర్చి అటు పాఠశాలకు, ఇటు గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు.

## సాయిబాబా దర్శనం ఓ అదృష్టం

- ఎస్ రాము చౌహన్, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని సాయిబాబా దేవాలయాన్ని స్థానిక ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గురువారం మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ వారికి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించారు. సాయినాధుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, సాయినాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, షిరిడి సాయిబాబా దేవాలయ అధ్యక్షులు ఇల్లం దుల శ్రవణ్ కుమార్, సెక్రటరీ దొడ్డి సుధాకర్, ట్రెజరరీ కర్నాటి జనార్ధన్,జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య, శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఉపా ధ్యక్షులు, సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ ఇమ్మడి భద్రయ్య,దొడ్డి వెంకటేశ్వర్లు, ఇల్లెం దుల బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు అవగాహన సదస్సు




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ప్రోబ్ల్యాబ్ ఫోరెన్సిక్ వారు ఫోరెన్సిక్ సైన్స్ పై అవగాహన సదస్సును కల్పించారు. ఈ సందర్భంగా ప్రొబ్లబ్ వారు సాంకేతికత్వం సాంకేతికతను, పరిజ్ఞానంను ఈ కంప్యూటర్ యుగం దృష్టిలో పెట్టుకొని ఫోర్జరీ డాక్యుమెంట్స్ పైన, డిఎన్ఏ సంబంధించి, సైబర్ క్రైమ్స్, సైబర్ సెక్యూరిటీ వాటిపై అవగాహన కలిపించారు. శాస్త్రీయ పరంగా కేసును పరిశోధించుటకు ఏ రకంగా ఫోరెన్సిక్ సైన్స్ ఉపయోగపడుతుందో వివరించడం జరిగింది. ఫోరెన్సిక్ సైన్స్ కేసులను విచారణలో ఉపయోగించు కోవడం వలన సరియైన న్యాయము జరుగుతుందని డైరెక్టర్ మరియు ఫౌండర్ మోహన్ ఎర్ర గొల్ల వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కె.వి.ఎస్ హరీష్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయు లు మరియు న్యాయవాదులందరూ పాల్గొన్నారు.

## విద్యార్థులు ధర్నా ఆందోళన




**జయభేరి, దేవరకొండ :**

స్థానిక మండలం దేవరకొండ ఆదర్శ పాఠశాలలో సుమారుగా 540 మంది విద్యార్థులు చదువుకున్నటువంటి పాఠశాలలో పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో స్థలం యొక్క యజమాని కోళ్ల ఫారం ఏర్పాటు చేసి ఉంచడం జరిగింది. దీనివల్ల వి ద్యార్థులు దుర్వావాసనతోటి విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యం పాలై వాంతులు విరోచనాల గురవుతున్నారని తక్షణమే కోళ్ల ఫామ్ తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కోళ్లఫామ్ ఎదుట ధర్నాను ఆందోళన కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యద ర్శి బుడిగ వెంకటేష్,సంతోష్, అర్జున్, మైథిలి, శివాని, భాగ్య, పల్లవి, శ్రావణి, శివాని, శిరీష, సంగీత, వెన్నెల, శ్రావణి, శ్రీవాణి, మేఘన, మౌనిక, అనూష, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



## దాడికి రావడం సిగ్గు చేటు

- BRS పార్టీ సీనియర్ నాయకుడు ఖాదర్ బాబా

**జయభేరి, దేవరకొండ :**

అరికపూడి గాంధీ అనుచరులను వెంట వేసుకొని తోటి ఒక శా సనసభ్యుడిపై దాడి చేయడం హేయమైన చర్య నేను కాంగ్రెస్ లో చేరలేదు ఇంకా బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్న అన్న అరికపూడి గాంధీ మాటలకు... కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శాంతియు తంగా రేపు ఉదయం అరికపూడి ఇంటికి వెళ్లి ఇంటిపై బిఆర్ఎస్ జెండా ఎగురవేసి అతనికి పార్టీ కండువా కప్పి కేసీఆర్ దగ్గరికి తీసు కెళుతా అన్నారు. రాజకీయాల్లో దానికి మీ అభిప్రాయం చెప్పాలి కానీ సమాధానం చెప్పకుండా కౌశిక్ రెడ్డి పై వాడరాని భాష మా ట్లాడుతూ.. దాడికి రావడం సిగ్గు చేటు కౌశిక్ రెడ్డి ని పోలీసులతో ఇంటిలోనే నిర్బంధించిన ప్రభుత్వం, అరికపూడి గాంధీని మాత్రం వందలాది అనుచరులతో కౌశిక్ రెడ్డి ఇంటిపైకి వెళ్ళి దాడి చేసేలా ఉసిగొల్పింది. అరికపూడి గాంధీని, వందలాది అనుచరులను కౌశిక్ రెడ్డి ఇంటి వద్దకు చేరే వరకు ఎందుకు అపలేకపోయారు. అతను ఎలా రాగలిగాడు.ఎవరి కనుసన్నల్లో ఇదంతా నడుస్తుందో ప్రజలందరికీ తెలుసు.

## లారీని ఢీకొన్న కారు.. ఇద్దరికి గాయాలు

**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ రోడ్డు ప్రమాదం లో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో వర్ధాన స్కూల్ వద్ద ఆగి ఉన్న లారీని ఏర్టిగా కార్ టిఎస్ 08 జీ వై 5688 ఢీ కొట్టింది. కార్ లో ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు , రాంపల్లి దాయర గ్రామానికి చెందిన దూసరి సాకేత్ 21 , ఇం ద్రసేనా రెడ్డి 21 గా గుర్తించారు. తీవ్ర గాయాలైన ఇద్దరినీ స్థానిక ఆసుపత్రికి తరలింపు , పరిస్థితి విషమం గా ఉంది.

## నల్సార్ లా యూనివర్సిటీ విద్యాదర్లు నిరసన

**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట్ మండలం కేంద్రంలోని నల్సార్ లా యూనివర్సిటీలో విద్యార్థులు నిరసన చేస్తున్నారు. నల్సార్ లా యూనివర్సిటీలో ఎంబీఏ 4వ సంవత్సరం విద్యార్థి వర్షిత్ ఆధ్వర్యంలో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో లా విద్యార్థులతో సమానంగా తమకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రధాన గేటు ముందు బిబిఏ, ఎంబీఏ విద్యార్థు లు నిరసన వ్యక్తం చేశారు.

## పథకాల పంట పండించిన విద్యార్థులకు సన్మానం

- అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు అభినందన సభ
- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి - పాఠశాల ప్రిన్సిపల్ అపర్ణ

**జయభేరి, సెప్టెంబర్ 12:**



మేడ్చల్ జిల్లా హకీంపేటలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో నిర్వహించిన మేడ్చల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సీఆర్ పీఎఫ్ విద్యార్థులు పాల్గొని 18 మెడల్స్ సాధించారు. ఈ సంద ర్భంగా విజేతలైన విద్యార్థులకు పాఠశాల ఆవ రణలో అభినందన సభ ఏర్పాటు చేసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డి. అపర్ణ మట్లాడుతూ తమ పాఠశాల నుండి విద్యార్థులు పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలన్నారు. అథ్లెటిక్స్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నా రు. వీరి క్రీడా ప్రతిభ వెనుక వ్యాయామ ఉపాధ్యా యుల పాత్ర ఎంతో ఉందని తెలిపారు. అంతే కాక తమ పాఠశాలలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ హరిశంకర్, హెడ్ మిస్సెస్ అశాజీ కుమార్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి రాజశేఖర్, ఉపాధ్యాయులు ఈశ్వర్ రావ్, వెంకట్ రాజు, గోపాలకృష్ణ, సీసీఐ డిపార్ట్ మెంట్ నవనీత రాణి, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మో.. ఎంత హడావిడి చేసిందో... కడుపు ఉందని.. డ్రామా...

**జయభేరి, వరంగల్, సెప్టెంబర్ 12:**



భారంగా నడుచుకుంటూ వైద్యుల వద్దకు వెళ్లి తనకు డెలివరీ చేయాలని కోరింది. పురిటి నొప్పులు వస్తున్నాయని హంగామా చేసింది. ఆ గర్భిణికి అవస్థ ఎక్కువగా ఉన్నదేమోనని వైద్యులంతా అలర్ట్ అయ్యారు. డెలివరీకి ఏర్పాట్లు చేశారు. సిబ్బంది కూడా సిద్ధమైం ది. ఇంతలోనే తాను ఒకసారి వాష్‌రూం వెళ్లివస్తానని చెప్పి వెళ్లింది. సెకన్ల వ్యవధిలోనే తిరిగి వస్తూనే వైద్యులపై దూషణలు మొదలు పెట్టింది. పిండం టాయిలెట్ లో పడిపోయిం దని, వైద్యులు పట్టించుకోకపోవడం వల్లే తన బిడ్డ దక్కకుండా పోయిందని వీరంగం సృష్టించింది. దీంతో డాక్టర్లంతా ఒక్కసారిగా ఖంగుతిన్నారు. అసలేం జరిగిందా? అని షాక్ అయ్యారు.పల్లవికి రెండేళ్ల క్రితం పెళ్లయిం ది. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం నాగులగుంట గ్రామానికి చెందిన ఈమెకు రాగ్యతండాకు చెందిన సుమతన్‌తో వివాహం జరిగింది. పెళ్లయిప్పటి నుంచి పిల్లల కోసం అత్తింటివారు ఎదురుచూశారు. ఏడాది క్రితం నుంచి పిల్లలు ఇంకా కావడం లేదని పల్లవిపై నోరుపారేసుకోవడం మొదలుపెట్టారు. దీంతో పల్లవి ఎవరూ ఊహించని డ్రామాకు శ్రీకారం చుట్టింది. ఎనిమిది నెలల క్రితం తాను గర్భం దాల్చినట్టు చెప్పింది. తన డ్రెస్‌లో బట్టలు జొ ప్పించుకుని గర్భం తరహా చూపించుకుంది. కట్టుకున్న భర్త, అత్తింటివారిని సహా అందరినీ తాను గర్భవతిని అని నమ్మించింది. ఆ తర్వాత ఆశా వర్కర్లను కూడా ఆమె బోల్తా కొట్టించింది. నెలనెలా ఆస్పత్రికి కూడా చెకప్‌లో కోసం వెళ్లి వచ్చేది.రోజులు గడుస్తున్నాయి. నెలలు గడు స్తున్నాయి. ఆమె కూడా తన పొట్ట సైజును పెంచేలా బట్టలు ఎక్కువ అమర్చుకోవడం చేసింది. తీరా ఈ డ్రామాకు ఫుల్ స్టాప్ పెట్టే రోజు రానేవచ్చింది. తనకు పురిటినొప్పులు వస్తున్నాయని ఇంట చెప్పింది. జనగామా జిల్లాలోని మాతా శిశు హాస్పిటల్‌కు పల్లవిని తీసుకుని వచ్చారు. తనకు పురిటి నొప్పులు వస్తున్నాయని, వెంటనే డెలివరీ చేయాలని ఆమె కోరింది. ఆమెకు నార్మల్ డెలివరీ చేస్తా మని వైద్య సిబ్బంది చెప్పారు. దీంతో ఆమె తాను ఒకసారి వాష్ రూమ్ వెళ్లి వస్తానని చెప్పింది. ఆ తర్వాత కొన్ని క్షణాల్లోనే అరుస్తూ.. వైద్యులను తిడుతూ తిరిగి వచ్చింది.తన గర్భం పోయిందని, డాక్టర్లు పట్టించుకోకపోవడం వల్లే పిండం కిందపడిపోయిందని పల్లవి ఆరోపణ లు చేస్తూ అరిచింది. ఆమె అరుపులతో వైద్య సిబ్బంది కొన్ని క్షణాలపాటు ఏమీ అర్థంకాక నివ్వెరపోయారు. తేరుకుని వాష్ రూం వద్దకు పిండం చూడటానికి వెళ్లారు. అంతే వారంతా షాక్ అయ్యారు. వాష్ రూంలో పిండంకు బదులు బట్టలు ఉన్నాయి. కాగా, విషయం తెలియక కొందరు ట్రీట్ మెంట్ కోసం సిబ్బంది పల్లవిని పరీక్షించినప్పుడు.. అసలు ఆమె గర్భ వతే కాలేదని తెలుసుకున్నారు. ఈ విషయంపై పల్లవిని నిలదీయగా.. తిరిగి వారిపై గొడవకు దిగింది. దీంతో వైద్య సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు.పిల్లలు కావట్లేదని అత్తింటివారు తిడుతున్నారని, అందుకే గర్భ వతి డ్రామా ఆడాల్సి వచ్చిందని పల్లవి పోలీసు విచారణలో అంగీకరించింది. కొన్ని బట్టలను అమర్చుకుని గర్భం తరహా చూపించిందని, రెండు చీరలను పొట్టపై అమర్చుకుని హాస్పి టల్ వచ్చినట్టు తేలింది.ఎట్టకేలకు అసలు విషయం బయటపడింది. కానీ, ఈ ఎనిమిది నెలలు ఆమె భర్తను, అత్తింటివారిని, గ్రామ స్తులను, చివరికి గ్రామంలోని ఆశా వర్కర్లను ఎలా నమ్మించిందా? నెలానెలా హాస్పిటల్‌లో చెకప్ సమయంలోనూ వైద్యుల కంటి నుంచి ఎలా తప్పించుకుందా? అనేది అర్థంకాక వారు తలలు గోక్కుంటున్నారు. పల్లవి మానసిక పరి స్థితి సరిగా లేదని గుర్తించి పోలీసులు, వైద్యులు ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

# మూవీభేరి

## సిల్లీ విషయాలు పట్టించుకోను..
## సమయం వృథా చేసుకోను...

ఇండస్ట్రీలో ఒక స్టార్‌కిడ్‌కు లభించినంత తేలిగ్గా మిగతావాళ్లకు అవకాశాలు రావు. అది వాళ్ల గొప్పతనం కాదు. వారి తల్లిదండ్రుల కష్టం.' అన్నారు ఢిల్లీ భామ రకుల్ ప్రీత్‌సింగ్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నెపోటిజానికి సంబంధించిన ప్రశ్న రకుల్‌కి ఎదురైంది. దీనిపై ఆమె ఆసక్తికరంగా స్పందించారు. 'ఇండస్ట్రీలో బంధుప్రీతి ఉన్న మాట వాస్తవం. దీనివల్ల అవకాశాలు కోల్పోయిన వారిలో నేనూ ఒకదాన్ని. అయితే.. నేను సైనికుడి కూతుర్ని. నాన్న సలహాలు, సూచనలతో ఎదిగిన దాన్ని. సిల్లీ విషయాల గురించి ఆలోచించి సమయం వృథా చేసుకునే తత్వం కాదు నాది. అవకాశాలు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. ఆ సినిమాలు మనవి కావు.. అనుకొని ముందుకు సాగా. ఏం చేస్తే వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెట్టా. ఆ వ్యక్తిత్వమే నన్ను నిలబెట్టింది. గొప్ప పాత్రలు పోషించేలా చేసింది' అంటూ చెప్పుకొచ్చింది రకుల్. ప్రస్తుతం ఆమె అజయ్‌దేవగణ్‌తో 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నది.





## లొకేషన్ ఎక్కడో మరి

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని భామ నభా నటేశ్. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఈ ప్రాజెక్ట్ తర్వాత మళ్లీ ఆ రేంజ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తోంది నభా నటేశ్. సినిమాలతో వినోదాన్ని అందిస్తూనే.. మరోవైపు సోషల్ మీడియాలోను చురుకుగా కనిపించే ఈ భామ కాఫీ బ్రేక్ తీసుకుంది. ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉండే ఈ భామ కాస్త రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సరదాగా కారులో తన కిష్టమైన కేఫ్‌కు వెళ్లింది. బ్లాక్ సన్ గ్లాసెస్‌తో చిరునవ్వులు చిందిస్తూ తనకిష్టమైన కాఫీ తాగింది నభా నటేశ్. ఈ స్టిల్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ కాఫీ, దయ, రోజువారి అవసరాలు.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇంతకీ ఈ బ్యూటీ ఎక్కడికెళ్లిందనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. ఈ ఫొటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవలే ప్రియదర్శితో కలిసి డార్లింగ్‌లో నటించగా.. బాక్సాఫీస్ వద్ద ఫెయిల్యూర్‌గా నిలిచింది. ఈ భామ ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ నటించిన స్వయంభు చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.




## దసరాకు విశ్వంభర టీజర్..
### జనవరి 10న ప్రేక్షకుల ముందుకు

అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. 'బింబిసార' ఫేమ్ వశిష్ట సోషియో ఫాంటసీ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఓ దైవిక కార్యం నెరవేర్చడానికి భువిపై అడుగుపెట్టిన కారణజన్ముడికి, విశ్వంభర అనే లోకానికి మధ్య ఉండే సంబంధం, కార్యసాధనలో తను చేసే ప్రయాణం నేపథ్యంలో ఆద్యంతం సాహసం, సంభ్రమం కలబోతగా దర్శకుడు వశిష్ట ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రేక్షకులను ఓ సరికొత్త ప్రపంచంలో విహరింపజేసే చిత్రమిదని, విజువల్ ఎఫెక్ట్స్ ప్రధానాకర్షణగా నిలుస్తాయని మేకర్స్ అంటున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది. ఈ నేపథ్యంలో టీజర్ ఎప్పుడొస్తుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఆ పాటలో నటించే తార ఎవరు?

'పుష్ప 2' డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న కారణంగా నిర్మాణం విషయంలో దర్శకుడు సుకుమార్ వేగం పెంచారు. ఇప్పటికే ఫస్టాఫ్ ఎడిటింగ్ వర్క్ పూర్తయిందని తెలుస్తున్నది. ఇక సెకండాఫ్‌కు సంబంధించిన ఓ ఐటమ్ పాటతో సహా 20 రోజులు వర్క్ పెండింగ్‌లో ఉందని సమాచారం. ఫహాద్ ఫాజల్‌కు సంబంధించిన కీలకసన్నివేశాలు ఈ 20రోజుల్లోనే పూర్తిచేస్తారట. ఐటమ్ సాంగ్ రికార్డింగ్ పూర్తయిందనీ, చిత్రీకరణ మాత్రం బ్యాలెన్స్ ఉందని, ఈ పాటలో నటించే తార ఎవరు? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని యూనిట్‌వర్గాలు చెబుతున్నాయి. వచ్చే నెల తొలివారం నాటికి షూటింగ్ వర్కంతా పూర్తి చేయాలనే దృఢ నిశ్చయంతో సుకుమార్ ఉన్నారట. మొత్తంగా అల్లు అర్జున్ అభిమానులకు ఈ సినిమా విందుభోజనంలా ఉంటుందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. మైత్రీమూవీమేకర్స్ పతాకంపై ఈ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com